# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 131 | వరంగల్ | బుధవారం, 04 ఫిబ్రవరి 2026 | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను


పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745


### గోధుమ గింజలతో

## ఎమ్మెల్యే చిత్రం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందేలా అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ నాయకులు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మేడారపు సుధాకర్ తన మిత్రుడు జావిద్ తో కలిసి గోధుమ గింజలతో భారీ చిత్రాన్ని వేయించారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ.. పాలకుర్తిలో యువ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని, పాలకుర్తి ప్రజలకు మరింత సేవ చేస్తూ మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు.









## నాడు.. నేడు

పై చిత్రంలో కనిపిస్తున్న జనగామ జిల్లా లింగాలగణపురం మండలం చీటూరు గ్రామం నడిబొడ్డున ఉన్న మోడు ఎండిన చెట్టును 'పాలకుర్తి వాణి ప్రత్యేక ప్రతినిధి' 2025 నవంబర్ 2న తన కెమెరాలో బంధించారు. మరల అదే వృక్షాన్ని ఇటీవల సైతం కెమెరాలో తీయగా ఇలా దర్శనమిచ్చింది. ఎంత తేడా ఉందో మరి. ఎండిన మోడు వృక్షం ఎవరిపైనైనా కూలుతుందోనన్న భయంతోనే తొలగించినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ప్రకృతి ఇంతకు అర్థాలే వేరు కదా..!

- పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి

### హ్యాండ్ బ్యాగు చోరీ కేసు

## ఛేదించిన పోలీసులు




2



## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

- కేకులు కట్ చేసి సంబురాలు చేసుకున్న నాయకులు
- పాల్గొన్న యశస్విని రెడ్డి

2

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలను కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొడకండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో మండలంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మార్కెట్ డైరెక్టర్లు నాయకులతో కలిసి సురేష్ నాయక్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు, ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికలాంగుల పునరావాస కేంద్రంలో వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తూ పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకై శ్రమిస్తున్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి భగవంతుని ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు నియోజకవర్గ యూత్ నాయకులు,మండల నాయకులు, AMC డైరెక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, మహిళా నాయకులు.సోషల్ మీడియా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు



# సర్కారీ బడి ఉపాధ్యాయులకు సత్కారం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** దిక్సూచి కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి మండలం పెద్ద తండాకు చెందిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ బెస్ట్ స్కూల్ అవార్డును ఇటీవల పొందారు. ఈ నేపథ్యంలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఎంఈఓ నర్సయ్య, సర్పంచి బాలాజీ శాలువా కప్పి సత్కరించారు. ఇటీవల నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వారు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయులు శేషగిరిరావు, అనిల్, నవీన్, వార్డ్ మెంబర్స్ పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ విద్యార్థులకు వాటర్ బాటిల్స్, చైర్మన్ అశ్విని దశ్రు పెన్నులు, పరీక్ష ప్యాడ్లను విద్యార్థులకు అందజేశారు.

# ఆసుపత్రి పనుల్లో వేగం పెంచండి

**పాలకుర్తి వాణి, వరంగల్ :** వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పనుల్లో వేగం పెంచాలని హరీష్ చంద్రారెడ్డి అన్నారు. ఆసుపత్రి సంబంధిత పనుల పురోగతిపై మంగళవారం ఎంజీఎం ఆసుపత్రి పర్యవేక్షకులు హరీష్ చంద్ర రెడ్డి నిర్మాణ ప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ ఈ TGMSIDC, EE R&B శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆసుపత్రి నిర్మాణ పనుల్లో వేగం పెంచి, నిర్ధేశిత గడువులోగా పనులు పూర్తిచేయాలని నిర్మాణ సంస్థను సూచించారు. ప్రతి వారం పనుల పురోగతి నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు తెలిపారు. ఆసుపత్రికి అవసరమైన స్ట్రామ్ వాటర్ డ్రైన్స్, మంచినీటి సరఫరా వ్యవస్థ, ఇతర మౌలిక సదుపాయాలు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అలాగే మెడికల్ ఎక్విప్మెంట్ ఏర్పాట్లను కూడా సమాంతరంగా వేగవంతం చేయాలని అన్నారు. ప్రారంభోత్సవానికి అవసరమైన విధంగా అన్ని నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని నిర్మాణ సంస్థ L&T ను ప్రత్యేకంగా కోరారు. ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేలా పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని హరీష్ చంద్ర రెడ్డి తెలిపారు.

# పాలకుర్తి క్యాంప్ కార్యాలయంలో.. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన సంబురాలు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పాలకుర్తి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరాగాని కుమారస్వామి పాల్గొని మామిడాల యశస్విని రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ, ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, నియోజకవర్గ అభివృద్ధినే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రతినిధిగా మామిడాల యశస్విని రెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావడంలో, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడంలో ఆమె చిత్తశుద్ధి, నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకురాలిగా మామిడాల యశస్విని రెడ్డి నిలిచారని తెలిపారు. రాబోయే రోజుల్లో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే నాయకత్వ శక్తి ఆమెకే ఉందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్ ఆధ్వర్యంలో ముస్లిం విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ చేశారు.



# హ్యాండ్ బ్యాగు చోరీ కేసు ఛేదించిన పోలీసులు

**పాలకుర్తి వాణి, వరంగల్ :** వరంగల్ నగరంలో మరిచిపోయిన హ్యాండ్ బ్యాగును చోరీ చేసిన కేసును ఇంతజార్గంజ్ పోలీసులు ఛేదించారు. కొత్తగూడెం నివాసి శ్వేత అను మహిళ గత నెల 26 తెల్లవారు జామున వేములవాడకు వెళ్లేందుకు వరంగల్ వెంకట్రామ్ వద్ద బస్సు ఎక్కే సమయంలో ఆత్రుతలో టీవీఎస్ షోరూం ముందు హ్యాండ్ బ్యాగును మరిచిపోయింది. ఆ బ్యాగులో మూడు తులాల బంగారు ఆభరణాలు, రూ.30,000 నగదు మరియు ఒక వివో స్మార్ట్ ఫోన్ ఉన్నాయి. ఈ విషయమై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇంతజార్గంజ్ పోలీసులు క్రైమ్ నంబర్ 34/2026 గా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల విచారణలో టీవీఎస్ షోరూం ఉద్యోగి పల్లకొండ వేణు దొంగిలించాలనే ఉద్దేశంతో తన భార్య కళ్యాణి, తల్లి సరోజనతో కలిసి ముఖాలకు మాస్కులు కట్టుకొని వచ్చి, మరిచిపోయిన బ్యాగు తమదేనని వాచ్మెన్ కేదారిని నమ్మించి మోసపూరితంగా బ్యాగును తీసుకెళ్లినట్లు గుర్తించారు. సీసీ కెమెరాలు, ఐటీ కోర్ సాంకేతిక ఆధారాల సహాయంతో దర్యాప్తు కొనసాగించిన పోలీసులు ఈరోజు వాహనాల తనిఖీ సమయంలో నిందితులు వేణు, కళ్యాణిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి మూడు తులాల బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్ మరియు రూ.5,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన నగదును ఖర్చు చేసినట్లు విచారణలో వెల్లడైంది. నిందితులను రిమాండ్‌కు తరలించగా, వేణు తల్లి సరోజన పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో ఇంతజార్గంజ్ ఇన్స్పెక్టర్ ఎం.ఏ. షుకూర్, ఎస్సై సందీప్, పిఎస్సై తేజ, కానిస్టేబుల్స్ దీపక్, సురేష్ మరియు ఐటీ కోర్ సిబ్బంది సల్మాన్ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు.



# ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదినం సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ యువజన అధ్యక్షులు రాజేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అశోక్ యాదవ్,మాసంపెల్లి సాత్విక్ పటేల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జనగాం జిల్లా మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి ప్రత్యేకంగా రూపొందించిన ఫోటో ఫ్రేమ్‌ను బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ ,మండల అధ్యక్షులు గిరగానీ కుమార స్వామి గౌడ్, మండల యువజన అధ్యక్షులు మాదాసు హరీష్, గిర్ని తండా సర్పంచ్ ధరావత్ సుధీర్ , గణేష్ తదితరులు పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341